

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 20 | జూన్ | 2025 | పేజీలు : 22


## సురేఖ మంత్రి పదవి పోతుందంటూ

# తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు



బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారు

రాజీనామా చేసి మళ్లీ గెలవాలి

పరకాల నుండి సుస్మిత పటేల్ పోటీ

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్, జూన్ 19, మేజర్ న్యూస్: కొండా సురేఖ మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఫైర్ అయ్యా రు. గురువారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో నిర్వహించినన రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలలో పాల్గొన్న కొండా

మిగతా 2లో..



## నూతన పరిజ్ఞానంతో

# విద్యార్థులకు విద్యాబోధన

బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

బండారుపల్లి మోడల్ స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ

మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్): జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారు పల్లిలోని మోడల్ స్కూల్ లో రాష్ట్ర పంచాయతీ

మిగతా 2లో..

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. యూనిట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్ కమిషనరేట్ కు చెందిన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లతో పాటు ఇతర పోలీస్


మిగతా 2లో..

## మావోయిస్టు ఉద్యమ నేత గణేష్ పార్థివ దేహం కోసం ఎదురుచూపులు

### నేడు వెలిశాలలో గాజర్ల రవి అలియాస్ గణేష్ అంత్యక్రియలు

టేకుమట్ల జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య : మావోయిస్టు అగ్రనేత,కేంద్ర కమిటీ సభ్యులు ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన విషయం విధితమే, కాగా మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతదేహం అల్లూరు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు అనే విషయం తెలుసుకున్న సోదరులు గాజర్ల సమ్మయ్య, గాజర్ల అశోక్ అలియాస్ ఐతు

మిగతా 2లో..








## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



మొదటి పేజీ తరువాయి..

విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహిస్తున్నారు.ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని సిపి పేర్కొన్నారు. కార్యక్రమములో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్ అదనపు డిసిపి రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు, జోనల్కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సురేఖ మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు



మొదటి పేజీ తరువాయి..

మురళీధర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరాడంటూ మండిపడ్డారు. గతంలో కేసీఆర్, చంద్రబాబును మోసం చేశారని అన్నారు. పార్టీ మారి వచ్చిన వారు దమ్ముంటే మళ్లీ రాజీనామా చేసి గెలివాలని సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పరకాల నుండి తన కూతురు సుస్మిత పటేల్ రాజకీయ రంగ ప్రవేశం చేస్తుందని కొండా ము రళి స్పష్టం చేశారు. వరంగల్ తూర్పులో కొండా సురేఖ మరోసారి పోటీ చేస్తారని , తనకు పార్టీ ఎమ్మెల్సీగా మరోసారి అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. సురేఖ మంత్రి పదవి పోతుందన్న ప్రచారంలో నిజం లేదన తనకు సీఎం రేవంత రెడ్డి , రాహుల్ గాంధీ , సోనియాగాంధీ మద్దతు ఉందని పేర్కొన్నారు.

# నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన

మొదటి పేజీ తరువాయి..

రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు. ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్దులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని, అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్దులకు ధీటుగా ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి సీతక్క





ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో ఇన్ఫోసిస్ సంస్థచే కంప్యూటర్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరుల చే గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ఉద్యమ నేత గణేష్ పార్థివ దేహం కోసం ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి..

ఆంధ్ర పోలీస్ అధికారులను ప్రాదేయపడిన గణేష్ పార్తివదేహాన్ని చూపించకుండా కాలయాపన చేశారని, మావోయిస్టు అగ్రనేత ఏవోబి కార్యదర్శి గాజర్ల రవి ఆలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ పార్థివ దేహం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి తీసుకు వస్తున్నారనే సమాచారం మేరకు గజర్ల రవి సహచర ఉద్యమకారులు, బంధుమిత్రులు, స్నేహితులు ఆయన స్వగ్రామమైన వెలిశాలకు విచ్చేసి ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనప్పటికిని గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆలియాస్ ఉదయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి అప్పగించేంతవరకు వేచి ఉంటామని గాజర్ల అశోక్ అలియాస్ ఐతు వేచి ఉన్నట్లుగా విశ్వాసనీయ వర్గాల సమాచారం ద్వారా తెలియ వచ్చింది.

**నేడు వెలిశాలలో మావోయిస్టు అగ్రనేత గణేష్ అంత్యక్రియలు**







అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం మొదలుకొని నేటి మావోయిస్టు ఏవోబి కార్యదర్శి స్థాయికి ఎదిగిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ అంత్యక్రియలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు స్థానికులు బంధువులు తెలిపారు. కాగా అగ్ర నాయకులకు పుట్టినిల్లు అయిన వెలిశాల గ్రామం నుంచి పీపుల్స్ వార్ ఉద్యమం మొదలుకొని నేటి మావోయిస్టు ఉద్యమ ప్రస్థానంలో అంచలంచలుగా ఎదిగి పలు ప్రాంతాలలో భూస్వామ్య పెత్తందారు వ్యవస్థపై అలుపెరుగని పోరాటం చేసి అసువులు బాసిన గాజర్ల కుటుంబీకుల ఫోటోలు గల ఫ్లెక్సీ టేకుమట్ల మండల కేంద్రంలో చూపర్లను ఆకర్షిస్తుంది, అమరత్వం ఆకాశంలో చుక్కల వంటిది వెలుగును ప్రసరింప చేయడమే దాని పని,... గాజర్ల సారయ్య అలియా స్ భాస్కర్ అలియాస్ ఆజాద్.అధర్మ యుద్ధాన్ని ధర్మయుద్ధంతో కూల్చాలని తుపాకీ రాజ్యాన్ని తుపాకితోనే తుద తుద ముట్టించాలని నీవు పలికిన అమర హక్కు మా మార్గం నిర్దేశిస్తుంది... గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆలియాస్ ఉదయ్. అనే సూక్తులతో ఉన్న మావోయిస్టు అగ్ర నేతల బ్యానర్ టేకుమట్ల మండల కేంద్రంలో వెలిసింది.



## టియుసిఐ మహాసభలు జయప్రదం చేయండి

తొర్రూర్ జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందించి కష్టపడుతున్న కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం పోరాడాలని టీ యూ సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ లో జరుగు టీయుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభల ప్రచారాన్ని నేడు తోరూర్ లో విస్తృతంగా చేశారు. అన్నారం రోడ్డు లో గల భవన నిర్మాణ కార్మికుల అడ్డా మీద కార్మికుల ఉద్దేశించి రవి ప్రసంగిస్తూ సంఘటిత అసంఘటిత రంగాలలో కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలు కార్మికుల శ్రమ శక్తిని మరింత దోచుకోవడానికి పని గంటల పెంపు కోసం చట్టాలు చేయటం అన్యాయమని అన్నారు. నేడు అమలవుతున్న ఎనిమిది గంటల పని కోసం కార్మిక వర్గం రక్తం చిందించి ప్రాణాలర్పించి ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోళ్లు కార్మికుల మెడలపై వేలాడుతున్న కత్తిలా మారిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటితరంగాల కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి ప్రతి నెల మొదటి తారీకున వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలు తీసుకొని ఉన్నామని ఆయన తెలిపారు. సుమారు లక్ష మంది కార్మికుల సభ్యత్వం కలిగిన మహాసభలకు 30 జిల్లాల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు హాజరుకానున్నారని రవి తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా టి యు సి ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రేష్ పటేల్, ఉపాధ్యక్షులు అలిక్ చక్రబర్తి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, వడ్లకొండ లక్ష్మయ్య, యాకయ్య,గుంశావళి, మధు, రమేష్, బాలు,మహేందర్,వెంకన్న మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ




కన్నాయిగూడెం, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి సికెల్ సెల్ రక్తహీనతను తొలగించడానికి కట్టుబడి ఉందాం అనే నినాదంతో మరియు మన దేశంలో గిరిజనులకు తీవ్రంగా ప్రభావితం చేస్తున్న పది ప్రధాన ఆరోగ్య సమస్యలలో సికెల్ సెల్ ఎనీమియా ఒకటిగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గుర్తించిందని,దేశీ ఆదివాసుల జనాభాలో ఈ కేసులు పెరుగుతుండడం ఆందోళనకరం అన్నారు.నేడు ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా అవగాహన దినం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ ,హెల్త్ సూపర్వైజర్ రమణకుమారి, ఏఎన్ఎం కవిత ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




# భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబ లబ్ది పథకం సన్న బియ్యం బిఎల్ఓ లకు శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయి లో పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్ లో ఆధారాలు లేనట్లయితే నోటీసు ఇచ్చి సంజాయిషీ ఇస్తూ పరిష్కరించాలన్నారు.సాదాబై నామా, అసైన్డ్ లండ్ లను దశల వారీగా పరిష్కరించాలన్నారు.జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసి నివేదిక అందించాలన్నారు.సన్న బియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.బి ఎల్ వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు .అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలన ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి ఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డిఎం హతిరామ్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఇబ్బందులు వచ్చినహామీలు నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నాం

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్యమురళి నాయక్

### ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో కలలు సాకారం

### ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే



నెల్లికుదురుజూన్ 19 మేజర్ న్యూస్(సూర్య): పేదవాడి కళ్ళలో చిరునవ్వు చూడాలని ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు వచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నామని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ పనులకుగురువారంమండలంలోనినైనాల,నల్లగుట్ట తండా,జామ తండా,కాచికల్ గ్రామాలలో శంకుస్థాపన పనులను ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని,



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపిస్తుందని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించడానికి కార్యకర్తలు నాయకులతో పాటుగా ప్రజలు కూడా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోతహసిల్దార్ చందా నరేష్,ఎంపీడీవో బాలరాజు ,ఎంపి ఓ పద్మ, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,సీనియర్ నాయకు లు సత్యపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్,ఆకుతోటసతీష్, ఇట్టేదేవేందర్ రెడ్డి, జాగిరి యాకసాయిలు ,దండెంపెల్లి సోమయ్య ,పెరుమాండ్ల సమరం, యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, యాసం యాకన్న, బానోతురమేష్ ,రాజు నాయక్, బిక్షపతి,లక్ష్మణ్, వెన్నం క్రాంతి,జంగ వంశీ,గంగిడి ఎల్లారెడ్డి, పంచాయతి కార్యదర్శి లు అశోక్,శోభ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక వనరుగామారుతున్న ఇందిరా మహిళా శక్తి పథకం




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని, రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్**

హనుమకొండ, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం ఓ మంచి కార్యక్రమం కావాలని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాతలకు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో వనిత టీ స్టాల్ ని ప్రారంభించిన కలెక్టర్

**మహిళల ఆర్థిక స్వాలంబనే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

బచ్చన్నపేట, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో



ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందుకను గుణంగా మహిళా సంఘ సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్ లను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్హెచ్జి సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండు లక్షల రుణం పొంది వనిత టీ స్టాల్ ను ఏర్పాటు చేసుకున్నారు .అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని, జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా



మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్ల నుంచి రుణాలు అందేలా చేసి ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు . ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిమాండ్ కి తగ్గట్టు గా బిజినెస్ ను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు అనంతరం వనిత టీ స్టాల్ లో అందరికి కలెక్టర్ టీ ఆర్డర్ చేసి అట్టి బిల్ మొత్తాన్ని యజమాని రేణుకకు అందించారు. కార్యక్రమం లో డిఆర్డీఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, డి టి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య:దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనిరాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వ



యోవృద్ధుల సంక్షేమ శాఖ,అలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుం



డాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు. మాజీ కేంద్రమంత్రి పార్లమెంటు సభ్యులు జైపాల్ రెడ్డి దివ్యాంగుడే అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.అలింకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204



భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాంగులకు ఉప కరణాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, అలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### తక్షణమే పరిష్కారం అయిన మహిళా రైతు సమస్య

బచ్చన్నపేట, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఞ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసు కున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల



నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను



విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచిం



చారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.సదస్సు లో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు పాస్ బుక్ లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడం తో ఈనాటి రెవెన్యూ సదస్సు లో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది వెంటనే తహసీల్దార్ స్పందించి భూ భారతి పోర్టల్ లో ఆమె పేరు ను సవరించారు. కార్యక్రమం లో తహసీల్దార్, డి. టి పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా



### వరంగల్ తూర్పు నియోజకవర్గంలో

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వరంగల్, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పోచం మైదాన్ జంక్షన్ లో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుని తెలంగాణలో కులగనణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని కొండా మురళి తెలిపారు. దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలిపారు.




# స్విమ్మింగ్ పూల్ పనులను వేగవంతం గా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్లానిటోరియం, స్విమ్మింగ్ పూల్ మెట్ల బావి ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన



వరంగల్ టౌన్, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: స్విమ్మింగ్ పూల్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల అడ్మిన్ భవన నిర్మిత సైట్ ను , ప్లానిటోరియం తో పాటు నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ , శివనగర్ ప్రాంతం లో గల మెట్ల బావి, చింత గట్టు ప్రాంతం లోగల పద్మశాలి కమ్యూనిటీ హాల్ ప్రాంతాన్ని కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా స్విమ్మింగ్ పూల్ పనులను వెంటనే పూర్తి చేయాలన్న కమిషనర్ ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను పరిశీలించి ఇందులో ఏర్పాటు చేయనున్న మిషనరీ కి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అడ్మిన్ బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి ఈ ఎన్ సి వద్ద సాంకేతిక అనుమతుల మంజూరు కోసం పంపించడం జరిగిందని అధికారులు తెలుపగా అనుమతులు రాగానే పనులు ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం శివ నగర్ లోగల చారిత్రాత్మక మెట్ల బావి కమిషనర్ సందర్శించి నవీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఈ ఈ రవికుమార్, మాధవి లత, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ లు రాగి శ్రీకాంత్, మోజామిల్, హబీబ్, నరేష్ పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

### దేశం గర్వించే నాయకుడు రాహులు గాంధీ

### దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం

### రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ములుగు గట్టమ్మ వద్ద కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

### పూజల అనంతరం పెద్ద ఎత్తున గట్టమ్మ అమ్మవారి దగ్గర నుండి ఇంచెర్ల వరకు సాగిన బైక్ ర్యాలీ



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, భావి భారత ప్రధాని ప్రస్తుత ఎంపి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క హాజరయ్యారు. ముందుగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేకం పూజలు నిర్వహించి అనంతరం సుమారు 3 వేల బైక్ లతో ర్యాలీ గా ఇంచర్ల ఎం ఆర్ గార్డెన్ వరకు చేరుకోవడం జరిగింది. అనంతరం కార్యకర్తల సమక్షంలో రాహులు గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణం ఇచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో యాత్ర రాహులు గాంధీ పాదయాత్ర చెయ్యడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సూర్య, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి సామ రామ్మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి యూత్ కాంగ్రెస్ జలీల్ నేత కైలాష్ నేత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## స్వగ్రామ అభివృద్ధికి మేము ముందుంటాం

### దేవాలయ అభివృద్ధి పనులకు విరాళం అందజేసిన వీరగాని కుటుంబం



నెల్లికుదురుజూన్ 19 మేజర్ న్యూస్(సూర్య): ఎక్కడ స్థిరపడిన స్వగ్రామ అభివృద్ధికి మేము ముందుంటామనివీరగాని కుటుంబ సభ్యులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోనిశ్రీ రంగనాయక స్వామి దేవాలయ అభివృద్ధి పనులకుసాయంగా మేము ముందుంటామని వీరగాని మల్లేశం కుమారులుదయాసాగర్, ప్రేమ్ సాగర్ లుఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులకు లక్ష వెయ్యి 116 రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరంవారు మాట్లాడుతూఎంత ఎదిగిన ఎక్కడ స్థిరపడినస్వగ్రామాన్ని మరవమని స్వగ్రామ అభివృద్ధి పనులలోముందుంటామని అన్నారు.ఆలయ కమిటీ పక్షాన వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ  జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు నోటుబుక్ ల పంపిణీ



వర్ధన్నపేట జూన్19 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రం గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుళ్ళ రవి, యువజన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పత్రి భాను ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగ తీర్చిదిద్దడమే లక్ష్యముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో రూ .200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణంతో ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రంగ అనిల్, బ్యాలా బెట్రీస్, ఉపాధ్యాయులు రమణారావు బరిగల దేవయ్య, కుమారస్వామి, బి రాజకుమారి తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, రహీం, పార్టీ శ్రేణులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, సిలువేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీనివాస్, ముంజ కృష్ణ, తుమ్మల విజయ్, కొండేటి రాజు, తదితరులు పాల్గొన్నారు.






### రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రేగొండ,జూన్ 19, మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలో రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా జీవిస్తూ ప్రజలకు మరింత సేవలు అందించేలా చూడాలని భగవంతుణ్ణి కోరుకున్నామని అన్నారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి, సీనియర్ నాయకులు కోలేపాక సాంబయ్య, బండారి దేవేందర్, గండి తిరుపతి గౌడ్, పట్టెం శంకర్,ముద్దమల్ల రవి,యూత్ నాయకులు ఏనుగు సందీప్ రెడ్డి, సామల సురేందర్, ప్రవీణ్, తరుణ్, బొక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఫలితాలు సాధించడం అభినందనీయం

### మండల విద్యాధికారి జి. కొమురయ్య



స్టేషన్ ఘనపూర్, జూన్19,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ సారి పదవతరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని మండల విద్యాధికారి జి.కొమురయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బి. అక్షిత, కే.రమ్యశ్రీ, ఎండి.హసీనా, కే. స్పందన, ఎం. రూప, జి.అక్షయ్, జీ. మేఘనలకు 16 వేల రూపాయలు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో పాల్గొని మాట్లాడారు.వందశాతం ఫలితాలకు కృషిచేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులు ఉన్నాయని, నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు కూడా మరిన్ని ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ప్రతి విద్యార్థిపట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలియజేశారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్, పూర్వ విద్యార్థుల కమిటీ నాయకులు నాగ బండి వెంకటరామ నరసయ్య, యంజాల ప్రభాకర్, పాలకుర్తి సోమశేఖర్ ,వి. తిరుమల శ్రీనివాస్, ఎండి.దస్తగిరి, పాఠశాల కమిటీ చైర్మన్ జి. రాధిక, ఉపాధ్యాయు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీకు ఏ ఆపద వచ్చిన మా ఇంటికి రండి



### నా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి

### పరకాల నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ

### వ్యక్తిగత పనులపై గీసుగొండ తహసిల్దార్ కార్యాలయంకు కొండా

### మరియపురంలో మృతిచెందిన

### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

గీసుగొండ జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు తాను అండగా ఉంటానని,ఏ ఆపద వచ్చినా తమ ఇంటికి రావాలని కొండా మురళి అన్నారు.గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వ్యక్తిగత పనులపై గీసుగొండ తహాసిల్దార్ కార్యాలయంకు వచ్చారు.కొండా మురళి వస్తున్నారన్న సమాచారం తెలియడంతో ఆయన అభిమానులు,మాజీ ఏం.పి.టి.సిలు,సర్పంచ్లులు,వార్డు మెంబర్లు కార్యకర్తలు యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన వెంట తరలివచ్చారు.అనంతరం మరియపురం గ్రామంలో గంట శేషగిరి రావు చనిపోయారన్న విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మీకు ఏ ఆపద వచ్చినా నేను ఉన్ననని,మా ఇంటికి నేరుగా రండి,ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని,పరకాల నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ వచ్చిన కొండా దంపతులు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్ రాజ్,రడం భరత్,వీరగోని రాజకు



మార్, అల్లం మర్రెడ్డి, వీరరావు,మాజీ సర్పంచులు గాజర్ల గోపి,బోనాల అశోక్,కోల కుమారస్వామి,డోలే చిన్ని,దౌడు బాబు,బాధవత్ రవీ,గోనె మల్లారెడ్డి,సొసైటీ ఛైర్మన్ వీరస్వామి,రడం శ్రీధర్ పొగాకు బిక్షపతి, కక్కెర్ల సురేష్,సాంబయ్య,దూలం అనిల్, తాళ్ళపెల్లి అనిల్,బోడిగే శోభన్,బోగి శ్రీను, రాఘవేంద్ర, రాజు, దర్శనల రాజు,బొందలు,కందికొండ రాజు,కమలాకర్, దౌడు సునిల్,ప్రభాకర్, పులి. సూరయ్య ,గీసుకొండ మండల యూత్ అధ్యక్షుడు,మంద అనిల్,పీసల రాజు,పేర్ల శ్రవణ్, కార్తీక్,రణధీర్, చింటూ ,రఘు,ప్రశాంత్,శ్రీధర్,చోటు, అభిమానులు పాల్గొన్నారు.

## గుడుంబా రవాణా చేస్తున్న ఆటో పట్టివేత

### ఇద్దరు అరెస్ట్: పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ



పరకాల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద గురువారం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా నందిగామ రేలకుంట నుండి ఆత్మకూరు మండలం లోనికి ఆటో లో గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా సుజాత, భూక్యా జగన్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసి ఆటో, 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. రూట్ వాచ్ లో ఎస్సై సులోచన, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకులాల సమస్యలు పరిష్కరించండి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఆర్సిఓకు మెమోరాండం



పరకాల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: ఎం జె పి గురుకులాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్ సి ఓ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి బీసీ హాస్టల్స్ , కాలేజీ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అద్దె భవనంలో ఉంటున్నటువంటి విద్యార్థులకు వాటర్ మరియు బాత్రూం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అద్దె భవనంలో కొనసాగుతున్న హాస్టల్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు వారసుడు రేపటి తరానికి మార్గదర్శకుడు రాహుల్ గాంధీ

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పరకాల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్, పరకాల నియోజకవర్గ అధ్యక్షులు శ్రీధర్ ఆదేశాల మేరకు ఏఐసీసీ ఆగ్ర నేత ,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం పరకాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ పరకాల మండల అధ్యక్షులు దొమ్మటి కృష్ణ కాంత్, యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల జెమిని, యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ ఆధ్వర్యంలో పరకాల






పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత భారత ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన ముగ్గురు ప్రధాన మంత్రుల కుటుంబం నుంచి వచ్చిన గొప్ప నేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఆయన నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం, దేశ భద్రత, మహిళ సాధికారత, యువత అభివృద్ధి వంటి అంశాలకు పాటు పడుతు ప్రజల గొంతు గా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ నల్లెల్ల కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అల్లం శ్రీరామ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ, యూత్ కాంగ్రెస్ నాయకులు సిలువేరు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, ధర్నా వేణుగోపాల్, ఒంటెరు శ్రావణ్, మంద టునీట్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి

### మహిళలకు కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ చేసిన మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్): మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాలకు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విద్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని, తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రి ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధి కల్పించినప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లాలో మంత్రి ధనసరి సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు.జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు. అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వంలో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి, జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు.అనంతరం ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క , కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు. పిల్లలు మంత్రి సమక్షంలో ఎంతో ఉల్లాసంగా పాటలు పాడి వినిపించారు. పిల్లల ఉత్సాహాన్ని చూసి మన అంగన్వాడీ పిల్లలు కార్పోరేట్ కు ధీటుగా ఉత్సాహంగా చదవడం ఎంతో సంతోషంగా ఉందని సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డిఎస్పి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం, ఎంపిడిఓ రామక్రిష్ణ, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణలో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్19, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, సంబంధిత శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.








## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ఞ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు .కార్యక్ర మానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు ,సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగు పరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని, అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు,అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల లో, కాలేజీలలో ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ తెలిపారు. యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగాకు సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**దశలవారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం**

**బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు నమ్మొద్దు**

**ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదు**

**ఎమ్మెల్యే రేవూరి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి**

**16వ డివిజన్ అధ్యక్షులు - దుపాకి సంతోష్**

**గరీబ్ నగర్ లో వికలాంగురాలికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రం అందచేసిన కాంగ్రెస్ నాయకులు**

గీసుగొండ జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన వారికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుపాకి సంతోష్ అన్నారు.గురువారం వరంగల్ నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ లో ఉంటున్న వికలాంగురాలికి కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరపు సారయ్య ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో స్థానిక కార్పొరేటర్,బిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాలు నమ్మొద్దని అన్నారు.ఈ సందర్భంగా వికలాంగురాలు లింగంపల్లి నిర్మల ఇంటిని సందర్శించి వారికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాని అందించామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఆలస్యం అవ్వడంతో బీఆర్ఎస్ నాయకులు అదే అదునుగా చూసుకొని అమాయకురాలైన మహిళలను ముందు పెట్టి వారి రాజకీయ స్వలాభం కోసం ప్రయత్నం చేస్తు బిఆర్ఎస్ నేతలు విఫలమయ్యారు అని అన్నారు.గత బి.ఆర్.యస్ పాలనలో చేసిన కమిషన్లకు,అక్రమాలకు పాల్పడిన వారు ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడానికి పూనుకున్నారని ,తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రమాలకు, అరాచకాలకు తావు లేకుండా అభివృధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక గరీబ్ నగర్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు అమాయకపు దళిత మహిళ వికలాంగురాలను చూపిస్తూ బి ఆర్ యస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అసత్య ప్రచారాలకు తెరలేపిందన్నారు.ఇలాంటి ఉదంతాలను అసత్య ప్రచారాలను గరీబ్ నగర్ ప్రజలు నమ్మదని ,టోపీ పెట్టుకున్న నాయకులు వస్తున్నారు మనకు టోపీ పెడుతారన్నారు.గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా కనీసం ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపనపోలేదని,ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం గరీబ్ నగర్ ప్రజలకు మాయమాటలు చెప్పి సుమారు 18 మంది ఇండ్లను కూలగొట్టి ఇల్లు ఇస్తాము అని ఓట్ల కోసం రాజకీయం చేసిన పార్టీ బి ఆర్ యస్ అని,ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.ఇందిరమ్మ ఇల్లు నియమ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చే దిశగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు.గరీబ్ నగర్ ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతూ పది సంవత్సరాలు కాలయాపన చేసిన బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల బాధలు వారి గోడు వినకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి భూ కబ్జాలకు,అక్రమాలకు పాల్పడి ఇప్పుడు గరీబ్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసి మతిభ్రమించి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజాక్షేత్రంలోకి రావడానికి ఏ ఆధారం లేక అమాయక ప్రజలను మోసపరుస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తూన్నారని ఆరోపించారు. జిల్లాలోనే మచ్చలేని నాయకుడిగా సుధీర్గ రాజకీయ అనుభవం ఉన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు.ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా చిత్తశుద్ధితో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నారని,ఏ ఒక్క లబ్ధిదారుల దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సలహాలు,సూచనలు పాటిస్తూ పంచేస్తున్నామని పేర్కొన్నారు.కావాలనే కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన బి.ఆర్ఎస్ నాయకులు బురద చల్లుతున్నారన్నారు.ఏ ఒక్క లబ్ధిదారుడు దగ్గరైన డబ్బులు వసూలు చేసినట్టు రుజువు చేయిస్తే ఎంతటి శిక్షకైనా సిద్ధమేనని,బహిరంగ చర్చకు సిద్దామా అని సవాల్ విసిరారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇండ్లు వచ్చే విధంగా శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకుంటారని తెలిపారు.గతంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 93,95 సర్వే నెంబర్లలో భూ అక్రమాలకు పాల్పడి గరీబ్ నగర్ లోని పేద ప్రజలకు వచ్చే స్థలాని వారి సహచరులకు,బినామీలకు కట్టబెట్టి గరీబ్ నగర్ ప్రజలకు సొంత ఇంటి స్థలము లేకుండా చేశారని ఆరోపించారు.గరీబ్ నగర్ లోని సొంత ఇంటి లేని వారికి సర్వేనెంబర్ 93,95లో ఇల్లు ఇప్పించడం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కొండేటి కొమరా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లెం సుధాకర్, గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసారపు సారన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెక్కలక్ష్మి రమేష్, అఫ్రీన్, అంకేశ్వరపు రాజు, పిట్టల అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు జానీ, హుజూర్, జన్ను రాజు, మార్త రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు, పరకాల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెం సాయి కుమార్, గొట్టిముక్కుల పరిపూర్ణ చారి గుర్రపు వెంకటేశ్వర్లు శివరాత్రి పెద్ద వెంకన్న. కృష్ణ, పోలేబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**వాలీబాల్ కిట్ అందించిన ఎస్ఐ వెంకటేష్**



కన్నాయిగూడెం, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండల ఎస్సై యువతకు ప్రేరణగా నిలుస్తూ యువకులను, క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలన్న సంకల్పంతో, తుపాకులగూడెం యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత తమ ప్రతిభను క్రీడల ద్వారా పెంపొందించుకోవాలని, ఇందుకు పూర్తి మద్దతు తల్లిదండ్రులు కూడా ఇవ్వాలని కోరారు. యువతకు స్ఫూర్తినిస్తూ వారిని సానుకూల మార్గంలో నడిపే దిశగా ఒక ముందడుగుగా అందిస్తుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు. అనుమానాస్పద కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే, తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషికం అందిస్తామని ఎస్సై తెలిపారు.

## దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం

**జోడో యాత్ర తో దేశ ప్రజల ఐక్యత**

**దేశ రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**పరకాలలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**



పరకాల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య: దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గణనకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ ,సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పోరండ్ల సంతోష్, మేరుగు శ్రీశైలం, బండి సదానందం, చందుపట్ల రాఘవరెడ్డి, నల్లెల్ల అనిల్ , మార్క రఘుపతి గౌడ్, దుబాసి వెంకటస్వామి, జాఫర్ రిజ్వి , వొంటేరు శ్రావణ్ కుమార్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, పబ్బ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, జంగలి సతీష్, గడ్డం శివ, బొచ్చు శ్రీధర్, జెమిని, బొమ్మ కంటి చంద్రమౌళి, దొమ్మటి నాని, అల్లం శ్రీరామ్, ఏకు రవికుమార్, దుప్పటి సాంబశివుడు, బండారు కృష్ణ, కోటి తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రమదానం





కమలాపూర్ జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్, బస్టాండ్ ఆవరణలో ఏఐసీసీ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. అనంతరం ప్రయాణికులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన రాహుల్ గాంధీ 2007 సంవత్సరంలో యువతరానికి ప్రాతినిధ్యం వహించే జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా అనేక సేవలు అందించారని అన్నారు. రాహుల్ గాంధీ బాధ్యతలు తీసుకున్న తర్వాత యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ సంఘాల సభ్యత్వం సంఖ్య 2 లక్షల నుండి 2.5 మిలియన్లకు పెరిగిందని కొనియాడారు. యువత లో ఉత్సాహం నింపడం కోసం రాహుల్ గాంధీ అనేక కార్యక్రమాలు చేపట్టేవారని అన్నారు. రాజకీయాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచడంలో రాహుల్ గాంధీ చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో విద్య నాణ్యత, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి విద్యార్థి సమాజాన్ని ప్రభావితం చేసే సమస్యలను పరిష్కరించడానికి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థి నాయకులను ముందుకు నడిపేవారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి రూపొందించిన భారత్ జూడో యాత్ర ను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించి దేశ ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేయడాన్ని పసిగట్టిన రాహుల్ గాంధీ వారి కుట్రలను ప్రజల్లోనే ఎండగట్టాలని జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకుని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దానిలో కాంగ్రెస్ పార్టీ ముందుండాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు భారత రాజ్యాంగం గొప్పతనం గ్రామ గ్రామాన వెళ్లి ప్రజలకు వివరించి బిజెపి చేస్తున్న కుట్రలను వారి కళ్ళ ముందు ఉంచడం జరిగిందన్నారు. అలాంటి గొప్ప నాయకుడిని కాబోయే తరానికి ప్రధాని గా అందించే బాధ్యత యువజన కాంగ్రెస్ పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, పుల్ల వెంకటేష్, ఎండి ఆఫీస్, మిల్కూరి అరవింద్, వైనాల వంశీ , మెరుగు గణేష్ ఉప్పల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొండెద్దుల నాగరాజ్, మారపల్లి సత్యపాల్, పంజాల రాజేష్, చల్లూరి హరీష్, మొండెద్దు ల సంపత్, ఎండి జలీల్, రాకేష్, అజయ్, నేదునూరి నాగరాజు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు: డి.ఎస్.పి సూర్యనారాయణ



మహాదేవపూర్, జూన్ 19, మేజర్ సూర్య న్యూస్: గంజాయి, మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. నూతనంగా డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెలలో మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరిలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన ఆరుగురి కుటుంబ సభ్యులకి సంతాపం ప్రకటించారు, అక్కడ సూచన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తానని పేర్కొన్నారు. వర్షాకాలంలో గోదావరిలో నదీ ప్రవాహ తీవ్రత, లోతు ఎక్కువ ఉండును, కావున గోదావరిలోకి ఎవరు ఈతకు వెళ్లొద్దని, అలాగే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మండల పరిధిలోని జాతీయ,రాష్ట్ర రోడ్లమీద పశువులని విడిచిపెట్టరాదని, అలా చేస్తే వాటిని గ్రామపంచాయతీ ద్వారా స్వాధీనం చేసుకొని గోశాలకు తరలిస్తామని తెలిపారు. ట్రాక్టర్లను, బైకులను ఇతర మోటార్ వాహనాలను మైనర్లకు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల మీద వాహన యజమానుల మీద కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. మత్తు పదార్థాలైన గంజాయి, గుడుంబాలకు యువతరం దూరంగా ఉండాలని, ఒకవేళ గంజాయి సేవిస్తే వాళ్లపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సీఐ రామచంద్ర రావు , మహాదేవపూర్ ఎస్సై 2- నాందేవ్ , ప్రొబిషనరీ ఎస్ఐ సాయి శశాంక్ పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వృద్ధుడికి గాయలు



వర్ధన్నపేట జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై వృద్ధుడు రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం డీకోట్టడంతో తీవ్రగాయాలు అయిన సంఘటన గురువారం చోటు చేసుక ఉంది. ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గౌరవరపు రామచంద్రు తన బందువుల ఇంటికి వెళ్లే క్రమంలో వర్ధన్నపేట పట్టణంలో రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వా హనం ఢీకొట్టడంతో తీవ్ర గాయలు అయ్యాయి. క్షతగాత్రున్ని స్థానికులు ఆటోలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కాటారం, జూన్ 19, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం భారత బావి ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ బర్తే కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, గద్దె సమ్మిరెడ్డి, దోమల సమ్మయ్య, జక్కిరెడ్డి, మహేష్, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసిఎస్ డైరెక్టర్




కాటారం, జూన్ 19, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ గురువారం జాదురావుపేట పిఎసిఎస్ డైరెక్టర్ బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలుపించుకోవాలి




**పేదల సంక్షేమానికి అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత భాజపా ప్రభుత్వానిది**

**పేదల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది**

**దుంపిల్లపల్లి లో నిర్వహించిన సంకల్ప సభలో భాజపా నాయకులు వెన్నంపల్లి పాపయ్య, నిశిధర్ రెడ్డి, జన్నె మొగిలి**

రేగొండ,జూన్ 19,మేజర్ న్యూస్ (సూర్య) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలుపించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని,ముఖ్యంగా కార్యకర్తల మీద ఉందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దుంపిల్లపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లక్ష్యంగా సంకల్ప సభ నిర్వహించారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్ రెడ్డి, మండల ఇన్చార్జి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఈ సభను ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు భారాస ప్రభుత్వం కాలం గడిపినట్టే ఇప్పుడున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలం గడుపుతూ పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. అణగారిన వర్గాలకు,పేద ప్రజలకు ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలని కమిషన్లకు కక్కుర్తి పడుతుందన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలుపించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని, ముఖ్యంగా కార్యకర్తల మీద ఉందన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ... నరేంద్ర మోడీ సారథ్యంలో మూడోసారి అధికారంలోకి వచ్చి నేటికీ 11 సంవత్సరాలు పూర్తయిందని,ఈ 11 ఏళ్ల కాలంలో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, జవానులకు పూర్తి స్వేచ్ఛ, ముస్లిం మహిళలకు ఏళ్ల తరపడి పీడించబడిన త్రిపుల్ తలాక్ రద్దు,రైతుల సంక్షేమానికి కిసాన్ సమ్మాన్ నిధి,చేతి వృత్తుల నైపుణ్యానికి పీయం విశ్వకర్మ లాంటి అనేక పథకాలను పేద ప్రజల సంక్షేమం కొరకు తీసుకోచ్చిన ఘనత భాజపా ప్రభుత్వానిదని అన్నారు. మండల ఇన్చార్జి,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషిని బలపరచడానికి సంకల్ప సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతి రావు, జిల్లా నాయకులు పెరమాండ్ల తిరుపతి గౌడ్, కేతిరి రాజి రెడ్డి, మాజీ సర్పంచ్ అజ్మీరా సంధ్య రవీందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పాటి మల్లేష్, ఉపాధ్యక్షులు ఎల్లావుల రాజు, శివక్రిష్ణ, సర్వు కుమార్, మండల నాయకులు సత్తనపల్లి శ్రీధర్, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, బిజెవైఎం జిల్లా నాయకులు మాత శంకర్,రేసోజు శివరాజు, రాజేందర్, కొడగాని రాకేష్, ఉప సర్పంచ్ నీరటి రంజిత్, వార్డు సభ్యులు తోట రమేష్, బత్తిని రమేష్, మామిడి శెట్టి రమణ, బూత్ అధ్యక్షులు శ్రీపతి సతిష్, జున్నుతుల రాజు, పిండి రమేష్,కన్నెబోయిన భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పంపిణీ లోఎమ్మెల్యే జిఎస్ఆర్**

చిట్యాల, జూన్ 19 మేజర్ న్యూస్: రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రం రైతు వేదిక వద్ద జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ అర్హులైన రైతులందరూ డ్రిప్, స్ప్రింక్లర్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో ప్రతి అర్హత రైతుకు ఉద్యాన వన శాఖ ద్వారా సబ్సిడీ పథకాలను అందించాలని అధికారులను ఆదేశించారూ. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల వినియోగం వలన తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధ్య పడతాయని, ఇది సమర్థవంతమైన నీటి వినియోగానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ, జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, గూట్ల తిరుపతి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్, బుర్ర లక్ష్మణ్, సిగ్నెట్ కంపెనీ ఏరియా మేనేజర్ ఏ రాజు, జైన్ కంపెనీ ప్రతినిధి శ్యామ్ సుందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శిక్షణ పొందితే సాధించనిది ఏమీ లేదు




## కంపెనీల రాకతో ములుగు జిల్లా అభివృద్ధి

## రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు రూరల్ , జూన్ 19 (మేజర్ న్యూస్ సూర్య ): యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని, కుటుంబాలకు భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం ములుగులో పర్యటించిన మంత్రి సీతక్క జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన 100మంది నిరుద్యోగులలో పలు కంపెనీలకు ఎంపికైన 51మంది యువతకు నియామక పత్రాలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ తో కలిసి మంత్రి సీతక్క అందజేశారు. అదేవిధంగా బండారుపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో 10కంప్యూటర్లతో కూడిన నూతన ల్యాబ్ ను ప్రారంభించారు. ములుగు నుంచి పొట్లాపూర్ వరకు 11కిలోమీటర్ల మేర రూ.19కోట్లతో రహదారి వెడల్పు, పటిష్ఠ పరచే పనులకు శంకుస్థాపన చేశారు. ములుగు మండలం జగ్గన్నపేట గిరిజన




కళాశాలలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం టాస్క్ సెంటర్ లో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులతోపాటు క్రికెట్, హ్యాండ్ బాల్ స్టేట్ లెవెల్ మెడల్స్ విన్నెర్స్ రాధిక, ఇమ్రాన్, వాసు, రెజ్లింగ్ క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ సర్టిఫికెట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మంత్రి సీతక్క మాట్లాడు తూ.. పలు కంపెనీల ద్వారా శిక్షణ పొంది ప్రతిభ పెంపొందించుకుంటే సాధించనది ఏమీ లేదని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పలు కంపెనీలను కాపాడుకుంటూనే ఇతర కంపెనీలు రావడానికి ప్రయత్నించాలని, దీంతో ములుగు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ పెంపొందించుకోవడానికి టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం శిక్షణ పొందిన వారిలో 51 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. 40 కంపెనీలకు చెందిన యజమానులు ములుగు జిల్లాలో పర్యటించారని, 10 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. పలు కంపెనీల సహకారంతో మోడల్ పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, విద్యార్థులకు ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతీ వేసవిలో క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, టాస్క్ ప్లేస్మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్స్ హెడ్ స్నేహ రెడ్డి, మేనేజర్ రవి, శ్రీయా ఇన్ఫోటెక్ సీఈవో వినోద్, బండారుపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కోఆర్డినేటర్ అర్షం రాజు, డీవైఎస్ఓ సర్దార్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి, కోచ్ పైడిమల్ల సందీప్, రెజ్లింగ్ కోచ్ సతీష్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన

## భాజపా రాష్ట్ర నాయకులు పాపయ్య



రేగొండ, జూన్ 19,మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి జిల్లా రేగొండ మండలానికి చెందిన మృతుల కుటుంబాలను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య గురువారం పరామర్శించారు.ఇటీవల రేపాక గ్రామంలో వ్యవసాయ బావిలో ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయిన బోయిని తిరుపతి రాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో గురువారం రత్న సారమ్మ మరణించగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శల కార్యక్రమంలో వారి వెంట భాజపా మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, శివనాత్రి వేణు, పగడాల మనోహర్, గాజె కనుకయ్య, చావటి సంతోష్, మోటం మొగిలి, రేసోజు శివరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలివి విక్రయిస్తే పిడియాక్ట్ నమోదు చేస్తాం

## వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య




వర్ధన్నపేట జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే చట్ట ప్రకారం పిడియాక్ట్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలోని రైతు వేదికలో వర్ధన్నపేట సర్కిల్ పరిధిలోని వర్ధన్నపేట, జఫర్గఢ్, రాయపర్తి మండలాల ఫర్టిలైజర్స్ యాజమనులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ డిలర్లు రైతులు కోనుగోలు చేసిన ప్రతి దానికి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వలని కోరారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు మాత్రమే అందించాలని, తమ అధిక లాభాలు వచ్చే వాటిని రైతులకు అంటగట్టవద్దని సూచించారు. వ్యవసాయ అధికారుల, నిపుణుల సలహాలు రైతులు తీసుకోని పంటలో అదిక దిగుబడులు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. వర్ధన్నపేట మ ండల వ్యవసాయ అధికారి విజయ్కుమార్ మాట్లాడుతూ రైతులు పంటలకు మోతాదు మించి




యూరియాను వినియోగించడంతో అంత పంటకు వివిధ రకాల చీడపిడలు ఆశిస్తున్నాయని, యూరియను అధిక మొత్తంలో వినియోగించకుండా మోతాదును మాత్రమే వాడాలని రైతులకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. ఫర్టిలైజర్ షాప్ యాజమనులు స్టాక్‌బర్డు తప్పనిసరిగా రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయ డంతో పాటు వాటి వివరాలు ఏరోజుకు ఆరోజుకు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎస్సైలు చందర్, మేరుగు రాజు, వివిధ మండలాల డిలర్లు, తదితరలు పాల్గొన్నారు.

### అటవీ,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి ..
### గిరిజనుల సమస్యల పరిష్కారానికి సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషి చేయాలి..
### లంబాడి హక్కుల పోరాట సమితి కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్..



కేసముద్రం, జూన్ 18:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలునాయక్ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అజ్మీర బాలునాయక్ మాట్లాడుతూ.. కేసముద్రంలో ఉన్న గిరిజనలు దాదాపుగా అటవీ,పోడు భూములను కలిగి ఉన్నారని వారికి గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగి ఇప్పటివరకు అటవీ, పోడు భూములకు పట్టాలు రాక రైతులు రైతు బీమా రైతు బంధు విషయంలో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన గిరిజన రైతులందరికీ భూభారతి లో దరఖాస్తు చేసుకున్న గిరిజన రైతులందరికీ అటవీ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చొరవ తీసుకొని కేసముద్రం మండలంలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు జరుపల విజయ్, మండల జనరల్ సెక్రెటరీ భూక్య సురేష్ నాయక్, రవీందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



చిట్యాల, జూన్ 20 మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జూకల్ గ్రామంలోని బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో బిజెపి మండల ధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో దేశాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేస్తూ పేదల అభివృద్ధికి పాటుపడిందన్నారు దేశ ప్రజల కోసం తీసుకొచ్చి అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉండడం గర్వకారణమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమ పథకా లను ప్రజలకి తీసుకెళ్లల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఆయన అన్నారు. బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ జన్నే మొగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అనేక రకాలుగా నిధులు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకటరాజవీరు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, సయ్యద్ గాలిబ్, గుండ సురేష్, సుదగాని శ్రీనివాస్, గొప్పగాని సామి, శ్రీపెల్లి అనిల్, చేన్నవేనీ సంపత్, కుసుంబ సుందర్, అనుప మహేష్, కేంసారపు ప్రభాకర్, అశోక్ చారి, సారంగపాణి, మార్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### నిర్వహించిన జనగామ రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్.టీ.ఏ) మెంబర్ చిలువేరు అభి గౌడ్.



జనగామ టౌన్ జులై 19(సూర్య):- జనగామ జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ , కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల సిద్దయ్య , జాయ మల్లేష్, యువజన కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షులు నరేష్, ఎన్స్యూఐ జనగామ టౌన్ అధ్యక్షులు కార్తీక్ గార్ల ఆధ్వర్యంలో జనగమలోని నెహ్రూ పార్క్ వద్ద ప్రజలు, విద్యార్థుల మధ్యలో కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, ప్రజలకి పండ్లు పంచి నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బి.జె.పి కుల మత రాజకీయాలకు అతీతంగా దేశ ప్రజల కోసం కృషి చేసి వ్యక్తి దేశ ప్రజలందరూ కుల , మత, జాతులకు అతీతంగా కలిసి ఉండాలి , రాజ్యాంగ బద్దంగా అందరికి న్యాయం చేయాలనే ఉదేశంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రజల కోసం ప్రజల తరపున నిలపడిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. రాబోయే తరానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ పక్క అని కొని యాడారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎంఈఓ కాలేరు యాదగిరి...





కేసముద్రం, జూన్ 18:రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్,అదిలాబాద్ లోని క్రీడా పాఠశాలలలో ప్రవేశాల కోసం నిర్వహించే క్రీడా పోటీలను గురువారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కెకాలేరు యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ పరీక్షలు తొమ్మిది విభాగంలో నిర్వహిస్తారని, ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, ఇందులో పాల్గొని ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 24వ తేదీన జిల్లాలో జరిగే ఎంపిక పోటీలకు హాజరు కావాల్సిందిగా ఎంఈఓ కాలేరు యాదగిరి విద్యార్థులకు సూచించారు. కాగా మండలం నుండి సుమారుగా 26 మంది విద్యార్థిని, విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ కొమ్ము రాజేందర్, శంకర్,దామల్ల విజయ చందర్, పద్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేయడం శోచనీయం... కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్..



కేసముద్రం, జూన్ 18:రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేయడం శోచనీయం అని కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ అన్నారు. గురువారం తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తుందని అన్నారు. విద్యార్థులపై విద్యా సంస్థలు ఫీజు కోసం ఒత్తిడి తెస్తుండటంతో మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తరుణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అనేక మంది విద్యార్థులు తమ చదువును కొనసాగించలేని పరిస్థితిలోకి వెళ్లిపోతున్నారని అన్నారు. తక్ష ణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే, రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ అన్నారు.

## కల్వర్టు పూడ్చివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



కమలాపూర్ జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం జూజునూరు గ్రామంలోని డ్రైనేజీ నీరు వెళ్లే కల్వర్టు అక్రమంగా మట్టి పోసి మూసివేయడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. మర్రిపల్లి గూడెం నుండి జుజునూరు కు వెళ్లే ఆర్ అండ్ బి దారిలో డ్రైనేజీ కాలువ నీరు వెళ్లడం కోసం ఏర్పాటు చేసిన కల్వర్టు ను ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించి మట్టి పోయడం తో నీరు వెళ్ళలేని పరిస్థితి నెలకొందని తక్షణమే అధికారులు స్పందించి తమ ఇండ్ల లోకి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అక్రమంగా కల్వర్టు ను పూడ్చి వేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కార్మికుల సంక్షేమం కోసం మార్కెట్ ఆదాయం నుండి భీమా చెల్లించాలి.



ఏఐసీటీయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న..

కేసముద్రం, జూన్ 18: కార్మికుల సంక్షేమం కోసం మార్కెట్ ఆదాయం నుండే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకంలో డబ్బులు కట్టాలని ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మికులను ఉద్దేశించి ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కు సంవత్సరానికి సుమారు 8 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, కాని కార్మికులకు ఒనగూరింది ఏమీ లేదని అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రధానమంత్రి ఎక్సలెన్స్ అవార్డు పొందిన మార్కెట్ అని ,కార్మికులకు మాత్రం మార్కెట్ అధికారులు మార్కెట్ ఆదాయం నుండి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కట్టడం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని, కార్మిక ప్రయోజనాలు పట్టింపు లేనట్టు మార్కెట్ అధికారులు వ్యవహరిస్తు న్నారని, ఇది సమంజసం కాదని కంచ వెంకన్న అన్నారు. పాలకులు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏమి పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోవడం మూలంగా కార్మికులకు హక్కులు లేకుండా పోతున్నాయని, నిరంతరం ఎన్నో ప్రమాదాల మధ్య కార్మికులు తమ పనిని చేయుచున్నారని,వీరికి ప్రయోజనాలు కల్పించ డంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని వీటి సాధన కొరకు ఉద్యమాలే శరణ్యం అని, కార్మికులందరూ పోరాటాలకు సంసిద్ధం కావాలని కంచ వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు,రమణ బోయిన సురేష్, గద్దల సాలయ్య, బోడ వీరన్న నాయక్, ధారావత్ వీరన్న నాయక్ ,గుగులోతు లక్ష్మణ్,నేరడ వీరస్వామి, అందే భాస్కర, పుల్లన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సమస్యలు తెలుసుకోవడానికే పల్లెబాట





కార్యకర్తలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య):పల్లెల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడం కోసమే పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని చౌడూరు, రాంబోజిగూడెం, నల్లకుంటతండా గ్రామాలలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. పల్లెబాట కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తెలుసుకున్న ప్రతి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పల్లెలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శ గ్రామాలుగా మారుస్తామన్నారు. పల్లెల అభివృద్ధిలో గ్రామస్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామ కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నల్ల శ్రీరాములు మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం జరగకుండా పైపులీకేజులను అరికట్టాలి



నెల్లికుదురుజూన్ 19 మేజర్ న్యూస్(సూర్య) పంట నష్టం జరగకుండా పైపులీకేజులను అరికట్టాలని బాధితరైతు మద్దెలఉప్పన్న అన్నారు. గురువారంమండలంలోని కాచికల్ గ్రామానికి చెందినఉప్పన్న అనే రైతువిలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోకి వచ్చే మంచినీటి పైప్ లైన్ తనపొలం గుండా వెళ్తుందని,నీరు వెళ్లే పైపులైనులీకేజీ కావడంతోపొలంలో నీరు నిలిచి సమయంలో పంట కోసే సమయంలోపంట ఆరుతడి సమయంలో ట్రాక్టర్లుదిగబడి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామపంచాయతీకి,పంచాయతీ కార్యదర్శి పలుమార్లుచెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదనిఆవేదన వ్యక్తపరిచారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకున్యాయం చేయాలని, పైపు లైను లీకేజీ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## గ్రామ సమస్యలపై హుస్సేన్ నాయక్ ని కలిసిన బిజెపి మండల నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ కు వినతిపత్రం అందజేత......



నెల్లికుదురుజూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని నైనాల గ్రామసమస్యలను పరిష్కరించాలనిజాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటో హుస్సేన్ నాయక్ ని గురువారం హైదరాబాదులోని వారి నివాసంలోబిజెపి మండల నాయకులుతోట రమేష్,సురేష్ లుమర్యాదపూర్వకంగా కలిసివినతి పత్రాన్ని అందజేశారు.అనంతరరంరమేష్ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలోనిసమస్యలను,అంగన్వాడి సమస్యలనుటీచర్ హెల్పర్లను ,గ్రామంలోని వీధిలైట్ల తదితర అంశాలపై చర్చించామని అన్నారు. సమస్యలను వెంటనే స్పందించిఅధికారులతో చరవాణిలో మాట్లాడివీలైనంత వెంటనే సమస్యలను పరిష్కరించాలనిసూచించినట్లు తెలిపారు.తమగ్రామ సమస్యలపైసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాలకు అండ ఎమ్మార్పీఎస్ జెండా జూలై 7న ఎగరాలి.





### కోళ్ల శివ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి.

కొత్తగూడ,జూన్ 19 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7 తారీకు న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగాలనే కార్యక్రమం లో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో గంగారం మరియు కొత్తగూడ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ మరియు ఇసంపెల్లి అశోక్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం 30సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతుండగా కొత్తగూడ - గంగారం మండలాలలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలని మన ఉద్యమ పటిమను అనేకులకు సాటి చెప్పాలని మొదటి నుండి ఉద్యమానికి సహకరించిన వారి ని జెండా ఆవిష్కరణకు ఆహ్వానం పలకాలని ఆయన అన్నారు 30 సంవత్సరాల దండోరా ఉద్యమం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అధ్యక్షతనలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉండి గుండె జబ్బుల పిల్లలకు ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ కోసం వికలాంగుల హక్కుల పోరాటం స్థాపించి ఈ పార్టీ ఈ ప్రభుత్వాలు పట్టించుకోలేనటువంటి వికలాంగులకు వారికోసం ఒక సంక్షేమాన్ని స్థాపించి భారతదేశంలో ఎక్కడైనా వారి వాటవారికి దక్కాలని వారి వాట వారికి తగ్గేటట్టు చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ది అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు తెల్ల రేషన్ కార్డు కోట పెరగాలని ప్రతి కుటుంబంలో ఒకరికి ఆరు కిలోల బియ్యం రావాలని పోరాటం చేసింది ఎమ్మార్పీఎస్ అదేవిధంగా తల్లిదండ్రుల ఆస్తులు గుంజుకొని తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నడిరోడ్డు మీద వదిలేస్తున్న వృద్ధులను చూసి ప్రాణం చెల్లించిన మానవతావాది వృద్ధుల కోసం ప్రభుత్వాల మెడలు వంచి వారికి సంక్షేమాన్ని తీసుకొచ్చిన ఘనత ఎమ్మార్పీఎస్ కు దక్కుతుంది ఇంకా ఎన్నో సంక్షేమా ఫలాల కోసం పోరాటాలు జరిగించి వాటిని ప్రజల పక్షానికి చేర్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ మాత్రమే ఇకపోతే ఇప్పుడు జరుగుతున్న రాజకీయ చదరంగంలో బడుగు బలహీన వర్గాలు డబ్బుకు మందుకు అమ్ముడుపోయి భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి మన ఆయుధమైన ఓటు బ్యాంకును పెత్తందార్ కార్పొరేట్ తొత్తులుగా ఉన్నటువంటి కొంతమంది రాజకీయ స్వార్థపరుల చేతులు పెట్టి బడుగు బలహీన వర్గాల హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు ఇది గమనించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన బడుగు బలహీన వర్గాల కోసం ఏ చట్టాలైన ఈ భారత దేశంలో అన్ని అమలు జరిగే వరకూ ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని మహాజనులకు సోషలిజం రాజ్యాధికారం దక్కేవరకు ఈ పోరాటం ముందుకు వెళ్తుంది అని ఆయన అన్నారు ఎమ్మార్పీఎస్ పోరాటంలో బడుగు బలహీన వర్గాల పక్షాన ఉండి వారికి సంక్షేమ ఫలాలు అందించే ఏ రాజకీయ పార్టీనైనా ఎమ్మార్పీఎస్ కలుపుకొని పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపెల్లి యాకయ్య మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బాల్య శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కొత్తగూడ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ, మెట్టుపల్లి ఈశ్వరయ్య మాదిగ, గూడెల్లి రవి మాదిగ, మిడత పెల్లి మహేష్ మాదిగ, మచ్చ సాంబయ్య మాదిగ, బేడ బుడగ జంగం విభాగం నుండి పస్తం బిక్షం, పస్తం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి




### సాంస్కృతిక సారధి కళాకారుల అవగాహన ప్రదర్శన

పాలకుర్తి జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి ల ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాలకుర్తి గ్రామ%శీ%లో పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటినర్సయ్య ఆధ్వర్యంలో పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు ‘ విద్యార్థులకు పాటలు ,పల్లె సుద్దుల రూపంలో పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు ,ఈ సందర్భంగా సారధి కళాకారులు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిల్లలకు మెను ప్రకారం భోజన వసతి మరియు బడులల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ బానోత్ గణేష్, జనగామ శంకర్,, కారుపోతుల సోమయ్య కేమిటి కనకరాజు,సంజీవ్ నాయక్ పన్నీరు కనకరాజు, అనపర్తి స్వప్న ,,రంజాన్ బి,పద్మ, చల్ల చామంతి చల్ల మమత ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం...



కేసముద్రం, జూన్ 18 :కేసముద్రం మండలంలోని 13620 మంది రైతుల ఖాతాలో 11 కోట్ల 83 లక్షల రూపాయలు రైతు భరోసా జమ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ తో పాటు రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అలాగే సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు భరోసా అందించి రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు.ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మాజీ ఎంపీపీ భూక్య మల్సూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, చిదురాల వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,నూకల వెంకటేశ్వర్లు, నరేటి కొమరయ్య, గండి శ్రీనివాస్,సామ సుధాకర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, బానోత్ బాలు నాయక్, ఎండీ తాజోద్దీన్,రషీద్ ఖాన్, ఎండీ నవాజ్, షేక్ ముజ్జు, షేక్ సఫ్దర్ అలీ, తరాల సుధాకర్,బోడ విక్కి,శేఖర్ రెడ్డి, చెడుపల్లి ఎలందర్,బాల,హనుమ,బధ్య,శ్రీనివాస్,యాకాంతచారి,పరకాల కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి తోట అఖిల్,సామల నరసయ్య,అజిత్ రెడ్డి, నియోజవర్గ ఉపాధ్యక్షు డు హరి కృష్ణ,మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్,సుందర్ వెంకన్న, మాడిశెట్టి మల్లయ్య,తోట సుధాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు



భీమదేవరపల్లి, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయడం కోసం జూన్ 23న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ముల్కనూర్ మోడల్ స్కూల్ లో సంప్రదించాలని సూచించారు. 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఉచిత సౌకర్యాలతో కూడిన విద్యా బోధన కోసం పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## వక్ఫ్ బోర్డ్ ద్వారా నిధులు మంజూరు

## మసీదు ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య)ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గూడూరు మసీదు ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ..... ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మసీదులు, ఖబరస్థాన్ల అభివృద్ధికి వక్ఫ్ బోర్డు ద్వారా రూ. 49 లక్షలు మంజూరు చేశారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీలు కాంగ్రెస్కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్, జిల్లా మాజీ జెడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండీ మదార్, దేవేందర్, ఆది నారాయణ, మాచర్ల పుల్లయ్య, మైనారిటీ మండల అధ్యక్షులు సలీం, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్ అలీ , మస్జీద్ అధ్యక్షులు శంషుద్దీన్, నజీర్ ఇతర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



గూడూరు జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం రోజున రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగారాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ . గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.లి జిల్లా సహాయ కార్యదర్శి అరేం వీరస్వామి.

గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. తంగళ్ళపల్లి సునీల్. పేరాల సురేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. ఓర్సు శ్రీను. చాంద్ పాషా. మటన్ కుమార్ వాంకుడోత్ శ్రీను. రాంప్రసాద్. తంగళ్ళపల్లి కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల రిమాండ్

మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని డీఎస్ ఆర్ జెండాల తండాలో హత్య ఉదంతంలో నిందితులైన ఆరుగురు లో నలుగురిని మరిపెడ పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశ పెట్టారు.కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు. మిగతా ఇద్దరూ పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని ఎస్సై వెల్లడించారు.

## క్రీడా పాఠశాలలలో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు



మహబూబాబాద్, జూన్.19మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్స్లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 24 వ తేదీన నిర్వహించబడునని జిల్లా యువజన, క్రీడల అధికారి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని 2025-26 విద్యా సంవత్సరంనకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలకు ఈనెల 24 తేదీన ఉదయం 7 30గంటలకు పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం లో నిర్వహించబడునని అన్నారు. కావున 18 మండలాలలో ఎంపిక అయిన విద్యార్థిని,విద్యార్థులు సకాలంలో జిల్లా సెలక్షన్ కు హాజరు కావలసిందిగా కోరారు.ఇతర వివరాలకు 9440630681 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరన్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో మంచి నీరు రావడంలేదని మహిళల నిరసన.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 19.మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీళ్లు రావడంలేదని స్థానికంగా గ్రామపంచాయతీ పరిధిలో సురక్షిత మంచినీరు పైప్ లైన్ ద్వారా నీళ్ళు రాకపోవడంతో మహిళలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీళ్లు రాకుంటే ఎవరిని అడగాలని ఎవరిని అడిగినా స్పందించడం లేదని పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై అధికారులు,ప్రజాప్రతినిధుల పై మండిపడ్డారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ మంచినీరు ఇప్పించాలని వేడుకున్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించగా పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం ఓ ప్రకటనలో ఎంఈవో అనితా దేవి తెలిపారు.పోటీలలో 20 మందిని ఎంపిక చేయనుండగా,హాజరైన 13 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు.బాలుర లో ఎం.సాత్విక్ నాయక్,ఎం. రోషన్,పి.చిన్న,ఆర్.జై సాయినాథ్,ఏ.వీక్షిత్,కే. సంజయ్,పి.ప్రణీత్ కుమార్, బి.వర్షిత్,ఏ.ప్రేమ్ చంద్, బాలికలలో బి.శ్రావణి,బి. నందన,ఎం. అముక్తమాల్యద,బి.వర్షిత, బి. సాత్విక జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు 24 జూన్ జిల్లాస్థాయి పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్ లో హాజరు కావలసి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను తీసుకొని ఉదయం 8గంటల వరకు హాజరుకావాలని, విద్యార్థులతో పాటు వారి సర్టిఫికెట్లను కూడా తీసుకొరావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం..



**-గర్ల్స్ కు పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో ఉచిత వసతి,భోజన సదుపాయాలు కలవు.**

**-కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు.వార్డెన్ రాజ్యలక్ష్మి.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 19. బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మండలంలో క్యాంపెనింగ్ నిర్వహించారు.ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యాపకుల బృందంకొత్తపేట, గంధంపల్లి,సీతంపేట గ్రామలలో ఈ మధ్య టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు,మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరమని మోటివేషన్ చేశారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్,కరుణ, బాబూలాల్,రాజు, కుమారస్వామి,గిరి, స్నేహ,సదాశివుడు, సరితా,రాజేష్, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

# 11ఏళ్ళ నరేంద్ర మోడీ సుపరిపాలన దేశానికి శ్రీరామరక్ష.







**-ముఖ్యఅతిథిలుగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,**

**-రాష్ట్ర నాయకులు యాప సీతయ్య.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జూన్ 19.బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన మోడీ11 ఏళ్ళ పాలన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ అయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనాకాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని, దేశంలో పేద ప్రజలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, మన తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య మాట్లాడుతు రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు దేశం, దేశ భద్రతకు తోలి ప్రాధాన్యత ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడం కేవలం మోడీ కే సాధ్యామని అన్నారు.ఆర్టికల్ 370 అలాగే 35ఎ రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్మూ కాశ్మీర్,ట్రిపుల్ తలాక్ రద్దు, పెద్ద నోట్ల రద్దు, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ద్వారా దేశంలో సరికొత్త ఇండస్ట్రీపాలసీ తీసుకువచ్చి స్వదేశీ పరిజ్ఞానం తో యుద్ధ విమానాలు, అణు ఉత్పత్తి, ఆయుధాల తయారీ తో దేశానికి శ్రీరామరక్ష గా పరిపాలన సాగిస్తున్నారని, కరోనా వాక్సిన్, అయోధ్య రామ మందిరం, బులెట్ ట్రైన్, వందే భారత్ రైల్లు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకం అందిస్తుంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పాహల్గామ్ లో భారతీయ హిందువులను మతం అడిగి మరీ చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని కేవలం ఒక ఆపరేషన్ సింధూర్ కే భయపడి పాకిస్థాన్ మన దేశ సైనికులతో కాల్పుల విరమణకు సహకరించాలని ప్రాధేయపడిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో విమాల్ జైన్, సేతుపతి మురళి, మోకాళ్ళ విస్వేశ్వరరావు,శివకృష్ణ,తుమ్మల శ్రీనివాస్ రావు,నాద్దునూరి మంగమ్మ, వన్నం రామారావు,నంబూరి రామకృష్ణ, విరితోపాటు మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, శక్తి కమిటీ ఇంచార్జ్ లు, ఓబీసీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత





### - విద్యా రంగానికి కాంగ్రెస్ పెద్దపీట
### - కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దోజు వెంకన్న
### - అంగన్ వాడీ పిల్లలకు పలకల అందజేత

మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామానికి చెందిన చిదుముల వీరన్న ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు మద్దోజు మురళీకృష్ణ బాధిత కుటుంబానికి రూ. 2000లతో పాటుగ 50కేజీల బియ్యం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఉల్లెపల్లి మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న ఆధ్వర్యంలో పలకలు అందించటం జరిగింది. బాల్యం నుంచే నాణ్యమైన విద్యను అందిస్తే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీఠ వేస్తోందని మద్దోజు వెంకన్న అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉల్లోజు జానయ్య,బంటు ఉప్పలయ్య,బొడ్డు పెద్ద వీరన్న,బొడ్డు వీరన్న, బేతమల్ల శ్రీను,బంటు లింగయ్య,బంటు యల్లయ్య, బంటు వీరభద్రం,అంగన్వాడీ టీచర్స్ ఎం.లక్ష్మి,బి. కాంతమ్మ,పి.శ్రీలత,హెచ్ఎం విశ్వనాథం,లింగయ్య, రాజశేఖర్,బీమ్ల,ఆయాలు రుక్కమ్మ,జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ చంద్రలేఖ జన్మదినోత్సవ వేడుకలు





దేవరుప్పుల జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు నిహారిక స్నేహితురాలైన కళ్యాణి - కళ్యాణ్ దంపతుల కుమార్తె లక్ష్మీ చంద్రలేఖ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాల విద్యార్థులకు ఒక పూట రుచికరమైన భోజనం అందించి విద్యార్థులందరికీ కిడ్డీ బ్యాంక్, కాఫీ కప్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, మిఠాయిలు అందజేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పొదుపు అనేది చాలా ముఖ్యమని చిన్న వయసు నుండే పొదుపు అలవాటు చేసుకోవాలని అందుకే మీకు కిడ్డీ బ్యాంకు బాక్సులు అందజేయడం జరిగిందని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విలువైన సూచనలను సలహాలను విద్యార్థులకు ఇచ్చారు. అనంతరం విద్యార్థులందరూ లక్ష్మీ చంద్రలేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుగా, ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం లక్ష్మీ చంద్రలేఖ తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. రాజేంద్ర కుమార్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ జి నిహారిక రమాదేవి లక్ష్మణ రావు అరుణ అన్వర్ సుల్తానా శోభారాణి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు
### - కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ



మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య):దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలకు మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు రాహుల్ గాంధీ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.అనంతరం కేక్ కట్ చేసి స్తానికులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు, నాయకులు బోర గంగయ్య, సూరబోయిన ఉప్పలయ్య, గుండగాని వెంకన్న,అఫ్సర్ పాషా,బొడ్డు వెంకన్న, వీసారపు శ్రీపాల్ రెడ్డి, వాంకుడోతు రవి,మాలోతు బీకు నాయక్,సోమన్న,గండి రమేష్,యాకుబ్ పాష, సర్వర్,కారంపుడి ఉపేందర్, యాకుబ్ జానీ,బల్లెం రవి, గిరిపురం సైదులు,జాటోతు సురేష్,తొట్టి గౌతమ్, సందీప్,బానోతు నరేష్ నాయక్,మేఘనాథ్,కొంపెల్లి శ్రీనివాస్,రేఖ శ్రీనివాస్,బోడ రవి,అలువాల శ్రీనివాస్, సత్యనారాయణ,గుంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



గూడూరు,జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో గూడూరు గ్రామపంచాయతీ చంద్రు గూడానికి చెందిన కమల కుమారి చౌదరి 60.000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టే వెంకన్న,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,వారితోపాటు గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి అరేం వీరస్వామి,మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి, తంగళ్ళపల్లి సునీల్,పేరాల సురేందర్, చాంద్ పాషా తంగళ్ళపల్లి కృష్ణ,పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మారణహోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలి



## వామపక్ష పార్టీల డిమాండ్

మహబూబాబాద్ జూన్ 19మేజర్ న్యూస్ (సూర్య)గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతున్నదని, మారణహోమాన్ని సృష్టిస్తూ యుద్ధానికి పూనుకున్నదని,ఇప్పుడు ఇరాన్ పై యుద్ధం ప్రకటించి జనావాసాలపై రాకెట్ దాడులతో విధ్వంసం సృష్టిస్తున్నదని వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులు గౌని ఐలయ్య, విజయసారథి, సాదుల శ్రీనివాస్, పాయం చంద్రన్నలు అన్నారు. 10వామపక్ష పార్టీల పిలుపు మేరకు గురువారం మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ లో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్,సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్నలు ప్రసంగిస్తూ ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి పాలస్తీనాలో ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు, శరణార్థుల ఆశ్రయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ వేలాదిమందిని పొట్టన పెట్టుకుంటున్నదని విమర్శించారు. పాలస్తీనాలో పుట్టిన పసిపిల్లలను కూడా చంపుతామని ఇజ్రాయిల్ మంత్రి ప్రకటించటం ఆదేశం యొక్క అవమానవీయ యుద్ధ పిపాసతకు నిదర్శనమని పేర్కొన్నారు. కనీసం ఆహారాన్ని అందించడానికి కూడా ఆటంకాలు కల్పిస్తున్నదని, ఐక్యరాజ్య సమితితో పాటు, ప్రపంచవ్యాపితంగా ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తున్నా, అమెరికా దాని కొన్ని మిత్రదేశాల మద్దతుతో ఇజ్రాయిల్ ఈదాడులు కొనసాగిస్తున్నదని అన్నారు. ఇటీవల ఇరాన్ పై కూడా యుద్ధాన్ని ప్రకటించి భీభత్సం సృష్టిస్తున్నదని,అంతర్జాతీయ చట్టాలను, మానవహక్కులను కాలరాస్తున్నదని ఈదురహంకార మారణ హోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ అనుకూల విధానాలను విడనాడాలని, పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని, ఇజ్రాయిల్తో అన్ని రకాల సైనిక, భద్రతా సహకారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ దాష్టీకానికి బలౌతున్న పాలస్తీనాకు సంఘీభావంగా నిలబడాలని కోరారు. అనంతరం దురాక్రమణవాది,యుద్ధోన్మాది ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా, డివిజన్ నాయకులు అజయ్ సారథి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, ఎండీ ఫాతిమా, లింగ్యా నాయక్,చిరంజీవి, గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, హేమా నాయక్, ముస్తఫా,రషీద్, హలావత్ లింగన్న, గుజ్జు దేవేందర్, నందగిరి వెంకటేశ్వర్లు, యస్కే బాబు,తుడుం వీరభద్రం, బోనగిరి మధు,బట్టు చైతన్య,కొత్తపల్లి రవి,సామ పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కూలీకి వెళ్లి....అనంత లోకాలకు..

**- గుండెపోటుతో యువకుడు మృతి**

**- ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘటన**



మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య):కుటుంబ పోషణకు పని కోసం పట్నానికి వెళ్లిన యువకుడు గుండెపోటు గురై మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమరితండ గ్రామపంచాయతీ పరిధిలో ని అమీర్య తండాకు చెందిన వాంకుడోత్ అమీర్య (35) ది వ్యవసాయ కుటుంబం. భార్య ఇద్దరు కుమారులు కలరు. పిల్లల చదువు నిమిత్తం మరిపెడ పట్టణ కేంద్రంలో నివాసం ఉంటూ ఖమ్మంలో సుతారి పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే గురువారం కూడా రోజు మాదిరిగా ఖమ్మం కూలీకి వెళ్ళాడు. ఈ క్రమంలో పనిచేస్తూ ఛాతిలో నొప్పి వస్తుందని మేస్త్రీకి తెలిపాడు. వెంటనే వారు ఆస్పత్రికి వెళ్లి చూయించుకోవాల్సిందిగా సూచించారు. ఆసుపత్రికి వెళ్దామని బయలుదేరి ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే తోటివారు గమనించి దగ్గరికి వెళ్లి చూడగా అమీర్య విగత జీవిగా పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన బయలుదేరి వెళ్లగా అప్పటికే అమీర్య మృతి చెందినట్లు గుర్తించారు. అమీర్య మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఆదర్శ సమాఖ్యల నిర్వహణపై జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమం



భీమదేవరపల్లి, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య):మహిళా అభివృద్ధి సొసైటీ, ఏపిమాస్ (ఏపీఎంఏఎస్) సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 25 వరకు ఆదర్శ సమాఖ్యల నిర్వహణపై జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మహిళా అర్థిక్ వికాస్ మహా మండల్ (ఎం ఏ వి ఐ ఎం), హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సభ్యులు సంయుక్తంగా కలిసి మండలంలోని భరతమాత మండల సమాఖ్య ను సందర్శించారు. ఈ సందర్భంగా నవచైతన్య, హర్షిత గ్రామైక్య సంఘాల పనితీరును, సంఘాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలను తెలుసుకున్నారు. సమాఖ్యల పరిపాలన, ఆర్థిక నిర్వహణ అంశాలపై దృష్టి సారించారు. క్షేత్ర సందర్శన అనంతరం సంఘాలు, సమాఖ్యల నిర్వహణ పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీడి వెంకటేశ్వర్లు, డిపిఎం అనిల్ కుమార్, ఏపిఎం దేవానంద్, కోటేశ్వర్, సీసీలు, మండల సమాఖ్య సిబ్బంది, గ్రామైక్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు సమగ్ర కృషి





## డాక్టర్ బి. రవి రాథోడ్

మహబూబాబాద్, జూన్. 19మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం నిర్వహించిన వరల్డ్ సికిల్ సెల్ డే, ధర్తి, ఆబా, జన్ బాగీదరి అభియాన్ క్యాంపియన్ కు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించేందుకు సమిష్టిగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, మహబూబాబాద్ జిల్లాలో జూలై 3 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ వ్యాధి ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని, సుమారు 2.5 లక్షల మంది పిల్లలను,వారి కుటుంబాలను రక్షించడం లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా 17 హై ఫోకస్ రాష్ట్రాలలో 278 జిల్లాల్లో ఈ పథకం అమలవుతుందని, మహబూబాబాద్ జిల్లాలో 232000 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సికిల్ సెల్ అనీమియా ఒక జన్యు సంబంధ రక్త వ్యాధి అని, ఎర్ర రక్త కణాలు సాధారణంగా గుండ్రటి ఆకారంలో ఉండగా, ఈ వ్యాధిగ్రస్తులలో ఇవి కొడవలి (సికిల్) ఆకారంలోకి మారుతాయని, దీని వల్ల రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి రక్తహీనతతోపాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలుగుతాయని వివరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరూ కూడా సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేసుకోవడానికి, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులోనే కనిపించడం ప్రారంభమవుతాయని, రక్తహీనత, జాండీస్, కీళ్ల నొప్పులు, శరీర వాపులు, తరచుగా ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. వీటిని నివారించేందుకు ఎక్కువ నీరు త్రాగడం, పోషకాహారం తీసుకోవడం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడటం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారి మౌనిక, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, సూపర్వైజర్ కే.ఎల్.ఎన్. స్వామి, లోక్య, పుష్పలీల, మౌనిక, కిరణ్మయి, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఏనుమాముల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య,నగరంలోని 14 వ డివిజన్ ఎనుమాముల ముసలమ్మ కుంట పేస్ వన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ విచ్చేసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజా నాయకులు అని అన్నారు. ఆయన నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం సమనత్వం ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి అని అన్నారు. కార్యక్రమంలో మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, ఎస్టీ సెల్ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులి చేరి, రాధాకృష్ణ, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్ , ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని, సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవేల శ్రీను, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకామ్రాచారి , దస్రు నాయక్ ,పార్టీ సీనియర్ నాయకులు ఖల్నాయక్, సౌరం ప్రభాకర్ ,సౌరం మాణిక్యం ,సౌరం జయకర్, సంగారబోన రాజు, సంగార బోయిన రాజేష్ కన్నా, ఇందిరమ్మ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల సురేందర్ ,తోట శీను ,పల్లకొండ చందు ,ముక్తార్ మహేష్, మహిళలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది..





### జిల్లాలో 3616 మంది విద్యార్థుల చేరిక

### విద్య బాటలో ప్రతి ఒక్కరినీ నడిపించాలన్నదే లక్ష్యం

మహబూబాబాద్ జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లాలో బడిబాట కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది. గురువారం వరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3616 మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ఇది జిల్లా స్థాయిలో విద్యాభివృద్ధికి సంకేతంగా భావించవచ్చు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి ఎంఈఓలు, సంబంధిత ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలలపై విశ్లేషణ చేసి, నూతన పరిష్కార మార్గాలను సూచించారు.డీఈఓ మాట్లాడుతూజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది బడిబాటను కొత్త ఆవిష్కరణలతో నిర్వహిస్తున్నాం అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం, డి పి ఆర్ ఓ వారిచే జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీలు,మానవ హారాలు, ప్రతిజ్ఞలు, మీడియా, ఫేస్బుక్, వాట్సప్,ఇంటింటా మొబైల్, మైక్ ప్రచారం, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల సమావేశాలు వంటి నూతన ఆవిష్కరణలు తీసుకుని, చైతన్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బడి పండగ అనే నూతన కార్యక్రమాల ద్వారా జిల్లాలో గురువారం వరకు 3616 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడం జరిగిందనీ, అదేవిధంగా జీరో ఎన్రోల్మెంట్ స్కూల్స్ పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ శూన్య పర్యావరణం నుంచి సంపూర్ణ పాఠశాల వాతావరణం వైపు అడుగులు వేస్తున్నాం అని తల్లిదండ్రులకు నమ్మకం కల్పించి మన పాఠశాల లో విద్యార్థులను నమోదు చేయాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.జిల్లా లో మూతబడిన స్కూల్స్ తిరిగి ప్రారంభించుటకు ఉపాధ్యాయులకు మార్గనిర్దేశనం, మోటివేషన్ కల్పించారు. ఈ సందర్భంగా కొత్త గా ఏర్పాటు అయిన మండలాలలో స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ గురించి చర్చించారు.జిల్లా విద్యాశాఖ సమర్థవంతమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నది. ప్రతి పాఠశాలా ప్రాంగణం విద్యార్థులతో కళకళలాడేలా చేయడం మా సంకల్పమని ఆ బాటలో పయనిస్తూ మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించినటువంటి ఎంఈఓ లను,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు.

## జనగామ లో రచ్చబండ కార్యక్రమం



జనగామ టౌన్ జూన్ 19 (సూర్య):-జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ వద్ద రచ్చబండ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు బొమ్మ కంటే అనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధనుంజయ మరియు జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ రావడం జరిగింది నరేంద్ర మోడీ పరిపాలనలో ఇంతవరకు జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ ఆర్థిక రక్షణ సంబంధించిన విషయాల గురించి రచ్చబండ కార్యక్రమం చర్చించడం జరిగింది . ప్రపంచ దేశాలలో జరుగుతున్నటువంటి యుద్ధ లను తన వరకు రాకుండా భారతదేశానికి రక్షణగా నిలుస్తున్నారు ప్రపంచానికి పెద్దన్నగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ భారతదేశాన్ని ముందుకు తీసుకోపోవడంలో సఫలమయ్యారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పజ్జూరి లక్ష్మి నర్సయ్య కీర్తి నర్సయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, జిల్లా ఉపధ్యక్షులు దేవరాయి ఎల్లయ్య, కల్నాల్ బిక్షపతి, కత్తుల లక్ష్మి పెద్దోజు జగదీష్, వారణాసి పవన్ శర్మ, సురోజు హరిప్రసాద్,బింగిరమేష్, కేశపురం రవి, గోధుమల అశోక్ తోకల హరీష్,దుసరి శివకృష్ణ,బాలాజీ,రాఘతర్ సింగ్,

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

### -జిల్లా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



జనగామ, టౌన్ జూన్19(సూర్య):-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృషమూర్తి,కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగారబోయిన జానకిరాములు,నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## లారీ, బైక్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



భీమదేవరపల్లి, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య):లారీ, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్ సమీపంలో గల హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన బాషబోయిన రవి(45) అనే వ్యక్తి పని నిమిత్తం హన్మకొండకు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని ఎల్కతుర్తి సమీపంలో గల కార్మెల్ స్కూల్ వద్ద హుజురాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఎదురుగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడుపుతున్న రవి రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కాగా మృతుడు రవి గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేశాడు. అలాగే ఎంపీటీసీగా పోటీచేసి కొద్ది ఓట్లతోనే ఓటమి చెందాడు. దీంతో ఆయనకు రానురాను ప్రజల మద్దతు పెరిగింది. తిరిగి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో రోడ్డు ప్రమాదంలో ఆయన దుర్మరణం చెందడంతో సూరారం గ్రామంలో విషాదం అలుముకుంది.

## మిస్సింగ్ కేసును చేధించిన డోర్నకల్ పోలీసులు



డోర్నకల్ జూన్19: మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామంలో తన బంధువులు ఇంట్లో జరిగిన కార్యక్రమానికి వచ్చిన యువకుడు ఉల్లి రంజిత్(రాకేష్) (26) సంవత్సరాలుమహబూబాబాద్ నుండి తన కుటుంబసభ్యులతో శనివారం వచ్చారు.ఆదివారం సాయంత్రం తల్లి విజయలక్ష్మి వద్ద నుండి 20 రూపాయలు తీసుకుని రావిగూడెంలోనే బంధువులఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళాడు.రాత్రి వరకు ఇంటికి రాని రంజిత్(రాకేష్) కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేకపోవడంతో రాకేష్ ఆచూకీ కోసం వెతికారు.అతడు కనిపించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు.ఈ కేసును డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ సవాలుగా తీసుకున్నారు.ముందుగా రావిగూడెం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో రాకేష్ బైక్ ను పోలీసులు గుర్తించారు. నాలుగు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి ముల్కలపల్లి గ్రామ శివారు పాండవులు గుట్ట పక్కన రాకేష్ మృతదేహాన్ని డోర్నకల్ పోలీసులు గుర్తించారు. రాకేష్ ముఖం మీద బలమైన గాయాలను ఉండటంతో రాకేష్ ని హత్య చేశారని రాకేష్ బంధువులు అనుమానం వ్యక్తం చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజేష్ తెలిపారు.

# ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



### పాల్గొన్న 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏనుమాముల, జూన్ 19, మేజర్ న్యూస్ సూర్య, భారతదేశ ఆశాజ్యోతి, యువతకు స్ఫూర్తి, నియంత పాలనతో నలిగిపోతున్న దేశ ప్రజల కోసం ఒక్కడై పోరాడుతున్న ప్రజా నాయకుడు, ఏఐసీసీ అగ్రనేత ప్రతిపక్ష నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గేట్ ముందు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తూర్పాటి సారయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తాం శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జావేద్, పత్రి రాజేష్, 14వ డివిజన్ అన్ని గ్రామాల అధ్యక్షులు గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, మచర్ల స్టాలిన్, వరంగల్ భాషా, ఆరేపల్లి లింగాస్వామి, జన్ను రాజు, కంచ శ్రీనివాస్, త్రికోవేల శ్రీనివాస్, మహమ్మద్ జానీ, ల్యాగాల బిక్షపతి, బండ్ల సురేందర్ ,యూత్ నాయకులు కస్తూరి భరత్, పైసా మహేష్, కలకోట్ల వినోద్ కుమార్, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు




### 13 రెవెన్యూ గ్రామాల్లో భారీగా ఫిర్యాదులు
### ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తాం
### దేవరుప్పుల తహసీల్దార్ ఆడెపు అండాలు

దేవరుప్పుల జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలోని 13 రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిశాయని తహసీల్దార్ ఆడేపు అండాలు తెలిపారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు 19వ తేదీ బుధవారంతో ముగిశాయని తెలిపారు.

13 రెవెన్యూ గ్రామాలలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు భారీగా వచ్చాయని, చివరి రోజు అయిన దేవరుప్పుల మండల కేంద్రంలో 94 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజలు, రైతుల నుండి వచ్చిన భూ సమస్యల ఫిర్యాదుల పరిష్కారానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ ఎంఆర్ఐ ఏఎస్ఓ మనోజ్ కుమార్ రికార్డు అసిస్టెంట్లు రాజు మంజుల అటెండర్లు రేణుక చంద్రయ్య అక్బర్ గ్రామ రెవెన్యూ సహాయకులు నీరటి అబ్బయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ 3 వ డివిజన్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఏనుమాముల, జూన్ 19, మేజర్ న్యూస్ వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి గ్రామం లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ద పెద్దన్న, జన్ను అరుణకర్ , జన్ను సుధాకర్ ,3వ డివిజన్ కార్పొరేటర్ శోభారాా , జన్ను అనిల్ , యువజన నాయకులు జన్ను అనిల్,రాము, మాస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు



## కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**రాబోయే రోజుల్లో భారత ప్రధాని రాహుల్ గాంధీ**

**కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వజ్జ సారయ్య.**



కొత్త గూడ, జూన్ 19 (మేజర్ న్యూస్(సూర్య).కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు, వజ్జ,సారయ్య అధ్యక్షతన గురువారం రోజున వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు,వజ్జ సారయ్య మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధి అని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల ఐక్యతకు కృషి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుంకర బోయిన మొగిలి, డిసిసి సభ్యులు, వీరనేని వెంకటేశ్వరరావు, మండల అధికార ప్రతినిధి, ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్, బొల్లు రమేష్, మాజీ వైస్ ఎంపీపీ, కాడబోయిన జంపయ్య, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మండల యువజన అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ, నోముల ప్రశాంత్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఉపేంద్ర చారి, ఉపాధ్యక్షులు, చొప్పరి కుమార్, టౌన్ అధ్యక్షులు, వెలుదండి వేణు, కాట్రోజు బిక్షపతి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్, సిరికొండ సురేష్, యాదగిరి కిరణ్,దోనాల,లక్ష్మీనారాయణ, గోపి, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**-వాలీబాల్ కిట్ అందించిన ఎస్సై వెంకటేష్**





కన్నాయిగూడెం, జూన్ 19(మేజర్ న్యూస్ సూర్య)ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండల ఎస్సై యువతకు ప్రేరణగా నిలుస్తూ యువకులను, క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలన్న సంకల్పంతో, తుపాకులగూడెం యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత తమ ప్రతిభను క్రీడల ద్వారా పెంపొందించుకోవాలని, ఇందుకు పూర్తి మద్దతు తల్లిదండ్రులు కూడా ఇవ్వాలని కోరారు. యువతకు స్ఫూర్తినిస్తూ వారిని సానుకూల మార్గంలో నడిపే దిశగా ఒక ముందడుగుగా అందిస్తుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు. అనుమానాస్పద కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే, తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారిశోతికం అందిస్తామని ఎస్సై తెలిపారు.

# ఆత్మకూరు లో మెగా రక్తదాన శిబిరం



**దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీ కుటుంబం**

**భావిభారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ ఉద్యమం తోటే బీసీ కులగణన**

**- రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో మెగా రక్తదాన శిబిరం మరియు స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ**

**- భారతదేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీ కుటుంబం ఉద్యమం తోటే బీసీ కులగణన జరుగుతుంది**

**- యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్**

ఆత్మకూరు జూన్ 19, మేజర్ న్యూస్ (సూర్య):- గురువారం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు,100 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసారు. అలాగే పరకాల నియోజకవర్గంలో 5 వేల నోట్ నోట్ బుక్స్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ దేశంలో పాదయాత్ర చేసి ఉద్యమాన్ని ముమ్మరం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి బీసీ కులగన చేస్తుందన్నారు. నాడు భారతదేశం కోసం దివంగత ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రాణ త్యాగాలు చేసి భారతదేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లేక అన్యాయం జరుగుతుందని గుర్తించి ఉద్యమం చేసి కులగణనకు ఆధ్యుడైన రాహుల్ గాంధీకి దేశ బీసీలందరూ రుణపడి ఉంటారన్నారు.100 మంది యువకులు రక్తదానాన్ని చేయగా వారందరినీ ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల్లో కూడా యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ ఎంతో రిస్కు తీసుకొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు వారిని సమన్వయ కమిటీ సభ్యులు, మండల నాయకులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కమలాపురం రమేష్,ఇంచార్జి మనోజ్,రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు,ముద్దం సాంబయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,శ్రవణ్,దామెర అధ్యక్షులు నల్ల సుధాకర్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మంగరాజు, సిలువేరు రాజు, ప్రవీణ్,పోలేపక కార్తీక్,పిట్టల రాజకుమార్, కరీం పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక యాత్ర బస్సులు...






మహబూబాబాద్ జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య)టి జి ఎస్ ఆర్ టి సి మహబూబాబాద్ డిపో నుండి ప్రత్యేక యాత్ర బస్సులు నడపుతున్నారు. అందులో భాగంగా గురువారం కరపత్రాలు, పోస్టర్లు మహబూబాబాద్ బస్టాండ్ లో ప్రయాణికుల సమక్షంలో డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమం నందు టీఐ 2 శ్రీనివాస్, ఎం ఎఫ్ పాపిరెడ్డి , కె ఆర్ రెడ్డి, శంకర్ , ఎం డి నబి తదితరులు పాల్గొన్నారు.తేదీ 27జూన్ 2025 నుండి 5 ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ప్రారంభించారు. అందులో1. పంచారామాలు (అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట) రెండు రోజుల ప్యాకేజీ డీలక్స్ బస్సుతో ఒక్కొక్కరికి 1700/- రూపాయలు, బయలుదేరు సమయం రాత్రి 11 గంటలకు.2. సూర్యాపేట, నాగార్జునసాగర్ ,మాచర్ల, శ్రీశైలం. రెండు రోజుల ప్యాకేజీ డీలక్స్ బస్సుతో, ఒక్కొక్కరికి 1700 / రాత్రి 11 గంటలకు బయలుదేరును,3.వేములవాడ ,కొండగట్టు ,ధర్మపురి, గూడెం గట్టు ఒకరోజు ప్యాకేజీ ఎక్స్ప్రెస్ బస్సు తో ఒకరికి 900/ రూపాయలు, ఉదయం నాలుగు గంటలకు బయలుదేరును, 4. మల్లూరు ,బొగత జలపాతం, లక్నవరం, రామప్ప టెంపుల్ ఒకరోజు ప్యాకేజీ ఎక్స్ప్రెస్ బస్సుతో, ఒకరికి 700/ రూపాయలు ఉదయం 4 గంటలకు బయలుదేరును .5. వేయి స్తంభాల ,గుడి భద్రకాళి టెంపుల్, కిలో వరంగల్ ఒకరోజు ప్యాకేజీ ఎక్స్ప్రెస్ బస్సుతో, ఒకరికి 500 రూపాయలు ఉదయం 4 గంటలకు బయలుదేరును.పై యాత్ర స్థలాలు మాత్రమే కాకుండా మీకు అనుకూలమైన పుణ్యక్షేత్రాలు, విహారయాత్రలకు కూడా 30 మంది ప్రయాణికులు ఉన్నచో బస్సు సౌకర్యం మహబూబాబాద్ డిపో నుంచి కల్పించబడును. ఈ టూర్ ప్యాకేజీ బస్సులో సీట్లు %శీఅశ్రీఱఅవ ఝఝ.స్త్రంతీఎఎబం.ఱఅ% సైట్ లో, డిపో లోకూడా బుక్ చేసుకోవచ్చును. రిజర్వేషన్ నెంబర్ 03471 (శ్రీశైలం),03472(వేములవాడ). సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: డి ఎం 9959226054, శ్రీనివాస్:9441713896, నబి:9948214022.